బిజినేపల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

రంగ్‌బర్సే

- రంగులద్దుకున్న పల్లె, పట్టణాలు
- డీజే పాటలతో యువత ర్యాలీలు
- చిన్నా పెద్ద తేడా లేకుండా సంబురాలు
- ప్రజాప్రతినిధులు, అధికారుల శుభాకాంక్షలు

జిల్లా వ్యాప్తంగా హోలీ వేడుకలను ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి కామదహనం చేశారు. సోమవారం చిన్నా, పెద్ద తేడా లేకుండా సంబురాల్లో పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. వీధుల్లో యువత డీజే పాటలకు నృత్యాలు చేశారు. కులమతాలకతీతంగా ప్రజలంతా రంగుల పండుగలో మునిగితేలారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వీధుల్లో తిరుగుతూ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

- నెట్‌వర్క్, నాగర్‌కర్నూల్, మార్చి 25

పట్టణంలోని పలు కాలనీలో హోలీస ంబురాల్లో

తిమ్మాజిపేటలో రంగులు చల్లకుంటున్న దృశ్యం

తాడూరులో హోలీ సంబురాల్లో సెల్ఫీలతో బీఆర్ఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్‌లో హోలీస ంబురాల్లో చిన్నారులు,ప్రజలు

అచ్చంపేట:వా కర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో హోలీ సందడి

కొల్లాపూర్ : గాంధీనగర్‌లోర ంగులతో తడిసిన పిల్లలు

కల్వకుర్తిలో వాసవీక్లబ్ఆ ధ్వర్యంలో నిర్వహించినే హోలీలో పాల్గొన్న సభ్యులు

కల్వకుర్తిలో రంగులు జల్లుకుంటున్నచి న్నారులు

వెల్దండలోహో లీస ంబురాల్లో పాల్గొన్న ప్రజలు

వంగూరు : రంగాపూర్‌లో హోలీజ రుపుకొంటున్నయువ కులు,చిన్నారులు

అచ్చంపేటప ట్టణంలో చిన్నారుల సందడి

అచ్చంపేట : సింగారంలో హోలీస ంబురాల్లో పాల్గొన్నయువ కులు

అమ్రాబాద్ : కుమ్మరోనిపల్లిలో హోలీ ఆడుతున్న చిన్నారులు

హోలీవే డుకల్లో మంత్రి జూపల్లి..

కొల్లాపూర్ పట్టణంలో బుల్లెట్‌బండిపై వెళ్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, మార్చి 25 : ఎక్సైజ్, పర్యాట కశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమ వారం కొల్లాపూర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పలువురు నాయకులు మంత్రికి రంగులు రుద్ది పండుగ శుభాకాంక్షలు తెలి పారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణికులకు రంగులు పూసి మంత్రి పండుగ శుభాకాం క్షలు తెలిపారు. పట్టణంలో బుల్లెట్ బండి నడుపుతూ యువకులతో కలిసి హోలీ సంబు రాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఇంటి వద్ద గిరిజన మహిళలు నృత్యాలు చేశారు.

రోడ్లపై గుంతలను పూడ్చండి సారూ

వీరంరాజుపల్లి-రామాజీపల్లి డొంక రోడ్డులో ఏర్పడిన గుంతలు

అంబగిరిస మీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు

బల్మూరు, మార్చి 25 : మండలంలోని అనంతవరం నుంచి అంబగిరి, చెంచు గూడెం, వీరంరాజుపల్లి, రామాజీపల్లి, చెన్నారం, బల్మూరు, శివారుల్లో ఉన్న డొంక రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారాయి. దీంతో ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. లింగాల మండ లంలోని అప్పాయిపల్లి, ఎర్రపెంట, చెన్నం పల్లి, పద్మన్నపల్లి, శ్రీరంగపూర్ తదితర గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు, ఉపా ధ్యాయులు, వివిధ శాఖల అధికారులు వెళ్తున్నా రోడ్డు మరమ్మతుల గురించి మాత్రం పట్టింపులేదు. నిత్యం ఇబ్బందులు ఎదుర్కొం టున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే అనంతవరం సమీపంలోని నల్లాచె రువు పూర్తిగా బురుదమాయంగా ఉండ డంతో ద్విచక్ర వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రామాలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు

సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 25 : జిల్లా కేంద్రంలోని సీతారామస్వామి ఆలయంలో ఫాల్గుణమాసం పౌర్ణమి హోలీ సందర్భంగా సోమవారం శ్రీరామ సహిత సత్యనారాయ ణస్వామి సామూహిక వ్రతాలు 12మంది దంపతులతో నిర్వహించారు. ఈ వ్రతాలు చే యడం వల్ల భక్తుల కోరిన కోరికలు తీరడంతో పాటు దారిద్ర్యం తొలగి అష్ట ఐశ్వర్యాలు, సిరి సందపలు సిద్ధిస్తాయని రామాలయ ప్రధాన అర్చకుడు వరదరాజన్ అయ్యంగార్ తెలిపా రు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో రవీందర్, రాములు, మల్లేశ్, యాదగిరి, రమాదేవి, శారద, మన్నెపురెడ్డి, శివ, రాజు, శ్రీనివాసులు , ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో అధికారులకు శుభాకాంక్షలు..

హోలీస ంబురాల్లో పాల్గొన్న ఎస్పీ దంపతులు

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హోలీస ంబురాలు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 25 : జిల్లా కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ సంబురాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హోలీ సంబురాలను నిర్వహించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘు నాథ్ దంపతులతో పాటు అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది సంబురాల్లో పాల్గొన్నారు. డీఈవో గోవిందరాజులు ఇతర అధికారులకు పలువురు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా జిల్లా కార్యాలయాల సిబ్బంది, ఉన్నతాధికారులు హోలీ సంబురాల్లో పాల్గొని ఒకరికొకరు రంగులు వేసుకున్నారు.

25ఎన్‌జికె71 సి - హోలీస ంబురాలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

నేడు డయల్ యువర్ డీఎం

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 25 : నాగర్‌కర్నూల్ డిపో పరిధిలో డయల్ యువర్ డీ ఎం కార్యక్రమాన్ని మంగళ వారం సాయం త్రం 4నుంచి 5గంటల వరకు నిర్వహిస్తున్న ట్లు డిపో మేనేజర్ టి.దేవరాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రయాణికులు ఈ 9959226288 నెంబర్‌కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు ఇవ్వాలని డీఎం కోరారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, మార్చి 25 : ఆర్టీసీ సేవలు, ప్రయాణికుల ఫిర్యాదులపై మంగళవారం ఉ దయం 11నుంచి 12గంటల వరకు ఆర్టీసీ డి పోలో డయల్‌యువర్ డీఎం నిర్వహిస్తున్న ట్లు డీఎం ఉమాశంకర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ప్రయాణికులు 9000405878 నెంబ ర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

నిరుద్యోగులకు కాంగ్రెస్ మోసం

సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

- **బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు యాదగిరి**

వెల్దండ, మార్చి 25 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యో గుల నుంచి ఎలాంటి ఫీజులు తీసుకోమని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు నిరుద్యోగులను ఫీజుల పేరుతో మోసగిస్తుందని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు యాదగిరి ఆరోపించారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లా డుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో టెట్ పేపర్ పరీక్షకు రూ.200 మాత్రమే ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1000 పెంచి యువతను మోసగిస్తుందని ఆరో పించారు. ఎలాంటి ఫీజులు తీసుకోమన్న కాంగ్రెస్ ఏకంగా నాలుగింతలు పెంచింద న్నారు. పేద విద్యార్థుల పొట్టకొట్టొద్దని హితవు పలికారు. ఇలాగే వ్యవహరిస్తే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పద న్నారు. సమావేశంలో పలువురు బీఆర్ ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

బల్మూరు, మార్చి 25 : మండల కేంద్రానికి చెందిన సారంగి భాగ్యరేఖ ఇంటిపై ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన కేశవులు, నరేశ్ రాళ్లు రువ్వి దాడికి పాల్పడిన ఘటన చోటుచేసుకున్న దని ఎస్సై బాలరాజు తెలిపారు. ఈ విషయం పోలీసులకు తెలుపగా, పోలీసులు శంకర్‌నా యక్, భీమ్లానాయక్ ఘటనా స్థలానికి చేరుకొని గొడవ చేయొద్దని సూచించారు. భాగ్యరేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్వకుర్తి, మార్చి 25 : కల్వకుర్తి పట్టణ, మండలంలోని ఎన్‌హెచ్ 167కే పనుల్లో భాగంగా విద్యుత్‌లైన్‌లు మార్చేందుకు మంగళ వారం కాటన్‌మిల్లు, మార్చాల విద్యుత్ ఫీడర్ లకు ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తు న్నట్లు టీఎస్ సీపీడీసీఎల్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.